# సామాజిక వివక్షపై శివతాండవం



## అగ్రకుల దురన్యాయంపై మూడోకన్ను తెరిచిన శంకరం

## పుంజాల శివశంకర్



మన మాట
ప్రతి పదం ప్రజల పక్షం

S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

సామాజిక, రాజకీయ, సినీ వారపత్రిక
చరిత్ర
నిన్న జరిగింది నేటి 'చరిత్ర' - నేడు జరిగేది రేపటి 'చరిత్ర'

ప్రత్యేక సంచిక





www.Sandeshtv.in

SANDESH PLUS

# వెనుకబడిన తరగతుల పాలిట అంబేడ్కర్

## బీసీ రిజర్వేషన్ల న్యాయపోరాట యోధుడు శివశంకర్

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలంటూ ఇపుడు తెలంగాణా కాంగ్రెస్ నేతలు ఢిల్లీలో హడావిడి చేశారు. బి.ఆర్.ఎస్. నాయకురాలు కల్వకుంట్ల కవిత హైదరాబాద్ లో దీక్ష చేశారు.భారతీయ జనతా పార్టీ నేతలూ బిసిలకు తమతోనే న్యాయం జరుగుతుందంటున్నారు. ఈ మూడు పార్టీల నేతలే కాదు దేశంలో ఎన్నో రాజకీయ పార్టీలు బీసీల జపం చేస్తూనే ఉన్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపుపై అన్ని పార్టీల నేతలూ సానుకూలంగానే ఉన్నట్లు చెబుతున్నాయి. అయితే అసలు బీసీ రిజర్వేషన్లు అనగానే ఎవరికైనా గుర్తుకు రావలసిన వ్యక్తి ఒక్కరే ఉన్నారు.







ఆయనే తెలంగాణ కు చెందిన మున్నూరు కాపుల ముద్దుబిడ్డ అలుపెరగని పోరాట యోధుడు పుంజాల శివశంకరే.

ఇందుకోసం ఆయన ఇరవై ఏళ్ల పాటు నిరాటంకంగా ఒంటరి పోరాటమే చేశారు. ఈ క్రమంలో ఎన్నో శక్తులు మోకాలడ్డాయి. ఎందరో అగ్రకుల నేతలు కుట్ర రాజకీయాలు చేశారు. అన్నింటినీ ఓపిగ్గా తిప్పికొడుతూ ఎంతో ఓపిగ్గా పోరాటాన్ని ముందుకు సాగిస్తూ అనుకున్నది సాధించిన  పరాక్రమవంతుడు శివశంకర్.చాలా మంది రాజకీయ పార్టీల నీడల్లో పైకి ఎదుగుతారు. కానీ శివశంకర్




మాత్రం తన స్వయంశక్తితో ఉన్నత శిఖరాలు అధిరోహించి ప్రధాన రాజకీయ పార్టీల దృష్టిలో పడ్డారు.

శివశంకర్ వంటి నేత తమ పార్టీలో ఉంటే అది తమకే లాభమని రాజకీయ లెక్కలు వేసుకున్న తర్వాత ఆ పార్టీలే ఆయన్ను పిలిచి రెడ్ కార్పెట్ వేశాయి. ఈ రోజు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న 112 బీసీ కులాలకు రిజర్వేషన్ల ఫలాలు అందుతున్నాయంటే అది శివశంకర్ పెట్టిన భిక్షే. ఆయన పోరాట ఫలమే అది.అందుకే బీసీల చరిత్ర అంటూ రాస్తే అందులో శివశంకర్ పేరు మకుటా యమానంగా వెలుగుతూనే ఉంటుంది.









అనుక్షణం ..సామాజిక న్యాయం కోసం

# అధ్యయనం

## ఎన్ని ఆటు పోట్లు ఎదురైనా చిరునవ్వుతోనే సాధించిన ధీరత్వం




పేద కుటుంబంలో పుట్టిన శిశశంకర్ చదువుల్లో మహా చురుకు. ఆయన బుర్ర పాదరసం కన్నా వేగం.చదువుకునే రోజుల నుంచే చుట్టూరా ఉన్న సమాజాన్ని చదువుతూనే వచ్చారు. కొన్ని సామాజిక వర్గాలు ఎందుకు వెనకబడి పోయి ఉన్నాయి..మరి కొన్ని సామాజిక వర్గాలు ఎందుకు అన్ని రంగాల్లో దూసుకుపోగలుగుతున్నాయి...కొన్ని కులాల పట్ల ఎందుకని వివక్ష ప్రదర్శిస్తున్నారు? కొందరికే ఎందుకు అందలాలు అందుతున్నాయి? అన్నవి ఆలోచిస్తూ మథన పడుతూ ఉండేవారు.

Stv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది
www.Sandeshtv.in




సమాజంలో ఎక్కువ నష్టపోయిన వెనుకబడిన బడుగు బలహీన వర్గాల జీవన ప్రమాణాలు మెరుగైతేనే దేశం ప్రగతి పథంలో పయనించగలుగుతుందని నమ్మారు. అందుకోసం తన వంతు ప్రయత్నం ఏదో ఒకటి చేయాలని చిన్న వయసులోనే కంకణం కట్టుకున్నారు. ఇందులో ఆయన సోదరుడు జగనన్న ప్రమేయం ఉంది. సామాజిక న్యాయం జరగాలన్న సిద్ధాంతాన్ని జగనన్న నుంచే అంది పుచ్చుకున్నారు శిశశంకర్. అది సాధించాలంటే బాగా చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాల్సిందే అని పట్టుదలగా ముందుకు సాగారు. ఈ క్రమంలోనే అమృత సర్ లో బిఏ ఆనర్స్ పట్టా అందుకుని 1949 లో హైదరాబాద్ లో అడుగు పెట్టారు శివశంకర్. ఆ వెంటనే హైదరాబాద్ ఉస్మానియా యూనివర్శిటీలో ఎల్.ఎల్.బి. లో చేరారు. 1952 లో న్యాయవాద పట్టా అందుకున్నారు.



ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది





ఇక హైదరాబాద్ బార్ కౌన్సిల్ లో న్యాయవాదిగా రిజిస్టర్ అయ్యారు. ఆ వెంటనే సిటీ సివిల్ కోర్టులో లాయర్ శ్రీహరిరావు దేశ్ పాండే దగ్గర జూనియర్ గా చేరారు. రాజ్యాంగంపైనా అందులోని అధికరణలపైనా అవగాహన పెంచుకున్నారు. రాజ్యాంగ సంబంధిత చట్టాలు అధ్యయనం చేస్తున్నప్పుడే దేశంలో బీసీలు దశాబ్దాలుగా మోసపోతూనే ఉన్నారని గమనించారు. రాజ్యాంగంలో ఎస్సీ ఎస్టీల అభ్యున్నతికి ఇచ్చిన భరోసా బీసీలకు స్పష్టంగా ఇవ్వలేదని తెలిసి బాధ పడ్డారు. మెజారిటీ ప్రజలు ఉన్న బీసీ కులాలకు న్యాయం జరగాలని ఆకాంక్షించారు.



# తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ మెప్పు పొందారు

## సామాజిక న్యాయ సాధన దిశగా అడుగులు వేశారు



బడుగు బలహీన వర్గాలకు సామాజిక న్యాయం సాధించాలన్న పట్టుదలతో శివ శంకర్ ఆలోచన చేస్తోన్న తరుణంలోనే 1953లో నాటి భారత ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ప్రభుత్వం ఎస్సీ ఎస్టీల తరహాలో సమాజంలో ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అణగారిన వర్గాలు ఏమేం ఉన్నాయో అధ్యయనం చేసేందుకు ఒక కమిషన్ వేశారు. అదే కాకా కలేల్కర్ కమిషన్. ఆ కమిషన్ తన నివేదికను కేంద్రానికి సమర్పించిందని తెలియగానే శివశంకర్ ఆనందానికి అవధులు లేవు. వెంటనే వెనుకబడిన వర్గాలకు చెందిన కొండా లక్ష్మణ్ బాపూజీ, గౌతు లచ్చన్న,బొజ్జా నరసింహులతో కలిసి ఢిల్లీ వెళ్లడానికి రెడీ అయ్యారు.





అయితే తీరా ప్రయాణమయ్యే సమయానికి కొండా లక్ష్మణ్ బాపూజీ అస్వస్థతకు గురి కావడంతో మిగతా ఇద్దరినీ తీసుకుని శివశంకర్ ఢిల్లీ వెళ్లారు. అక్కడ ప్రధాని నెహ్రూను కలిశారు. వెనుకబడిన , బడుగు బలహీన వర్గాల బతుకులు ఎంత దుర్భరంగా ఉన్నాయో నెహ్రూకు వివరించిన శివశంకర్ కాకా కలేల్కర్ కమిషన్ సిఫారసులను అమలు చేయాల్సిందిగా కోరారు. యువకుడైన శివశంకర్ చొరవకు ముచ్చటపడ్డ నెహ్రూ మీరు ఏం చేస్తున్నారు అని అడిగారు. తానొక యువ న్యాయవాదినని చెప్పగానే ఆప్యాయంగా నవ్విన నెహ్రూ మీకు ఉజ్వల భవిష్యత్తు ఉందని ఆశీర్వదించారు.


S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది
www.Sandeshtv.in



అలా నెహ్రూ తో  పరిచయం అయిన ముహూర్తం  ఎంత బలమైనదో కానీ..కాల క్రమంలో ఆ నెహ్రూ తనయ భారత ప్రధాని ఇందిరా గాంధీ దృష్టిలోనూ పడ్డారు శివశంకర్. ఎమర్జెన్సీ సమయంలో ఆమెకు న్యాయవాదిగా వ్యవహరించారు. ఆ తర్వాత ఆమె కేబినెట్ లోనే న్యాయ శాఖమంత్రిగా పనిచేశారు. చిత్రం ఏంటంటే ఇందిరా గాంధీ మరణానంతరం ఆమె తనయుడు



మరో భారత ప్రధాని రాజీవ్ గాంధీతోనూ మంచి సంబంధాలు కలిగి ఉన్నారు. ఇలా నెహ్రూ కుటుంబంలో మూడు తరాల  నేతలు మెచ్చిన  నాయకుడిగా అరుదైన చరిత్ర సృష్టించారు శివశంకర్.

# అడుగడుగునా అగ్ర కుట్రలే

## వ్యూహ ప్రతి వ్యూహాలతో 20 ఏళ్ల పాటు పోరాటాలే

అంత వరకు కేంద్ర ప్రభుత్వంలో బీసీలకు సంబంధించి ఒక జాబితా ఉంది. అయితే అప్పటికి హైదరాబాద్ సంస్థానం భారత దేశంలో విలీనం కాలేదు. దీంతో కేంద్రంలోని బీసీ జాబితాను నిజాం పాలకులు గుర్తించలేదు. అప్పటికి హైదరాబాద్ మేయర్ మాడపాటి హనుమంతరావుకు పెర్సనల్ అసిస్టెంట్ గా ఉంటూనే న్యాయ సలహాదారుగా వ్యవహరించారు శివశంకర్. హైదరాబాద్ విలీనం తర్వాత బూర్గుల రామకృష్ణారావు ముఖ్యమంత్రిగా ఉన్నారు. మాడపాటి సహకారంతో బూర్గులను కలిసిన శివశంకర్ హైదరాబాద్ రాష్ట్రంలో సామాజికంగా..ఆర్థికంగా.. విద్యాపరంగా వెనకబడిన కులాలను



గుర్తించి రాష్ట్రానికి సంబంధించిన ఒక బీసీ కులాల జాబితా తయారు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. శివశంకర్ వివరంగా చెప్పిన తర్వాత బూర్గుల సానుకూలంగా స్పందించారు.





ఓ జాబితా తయారైంది అయితే దాన్ని ఆరేళ్ల పాటు నాన్చిన కేంద్ర ప్రభుత్వం దాన్ని తిరస్కరించింది. 1956 లో హైదరాబాద్ రాష్ట్రం ఆంధ్రా కలిసి ఆంధ్ర ప్రదేశ్ అవతరించింది. దానికి రాయలసీమకు చెందిన నీలం సంజీవ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. ఆయన శివశంకర్ ప్రభృతులు ప్రతిపాదించిన బీసీ జాబితా పట్ల వ్యతిరేకతతో ఉన్నారు. అగ్రకుల భావజాలంతో బీసీలకు సామాజిక న్యాయం జరగాలన్న డిమాండ్ ను కూడా ఆయన సమర్ధించలేదు. 1960లో నీలం ఏ.ఐ.సి.సి. అధ్యక్షుడు కావడంతో ఆయన స్థానంలో ముఖ్యమంత్రి అయిన దామోదరం సంజీవయ్యను కలిశారు శివశంకర్. మళ్లీ బీసీల సమస్యలపై ఆయనకు వివరించారు. దామోదరం బీసీలకు సామాజిక న్యాయం జరగాల్సిందేనని ఒప్పుకున్నారు.





అయితే దీనిపై న్యాయస్థానాల్లో కొందరు న్యాయమూర్తులు మాత్రం బీసీలకు అనుకూలంగా వచ్చిన జీవోలను రద్దు చేశారు. న్యాయస్థానాల్లో కూడా బడుగు బలహీన వర్గాలకు చెందిన వారికి అన్యాయమే జరుగుతోందని శివశంకర్ గ్రహించారు. అక్కడ కూడా ప్రక్షాళన జరగాల్సిన అవసరం ఉందని భావించారు.మొత్తానికి చివర్లో కాసు బ్రహ్మానంద రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా న్యాయస్థానంలో ఆఖరి పోరాటానికి శివశంకర్ నే న్యాయవాదిగా నియమించింది ప్రభుత్వం. సుప్రీం కోర్టులో తనదైన శైలిలో పకడ్బందీగా వాదించిన శివశంకర్ తన సుదీర్ఘ కలను సాకారం చేసుకున్నారు. ఆయన సూచించిన బీసీ కులాల జాబితాలో ఉన్న వర్గాలకు రిజర్వేషన్లు ఇవ్వచ్చని సుప్రీం తీర్పునిచ్చింది. ఇది భారత దేశ చరిత్రలో..ప్రత్యేకించి బడుగు బలహీన వర్గాల చరిత్రలో మేలి

S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది
www.Sandeshtv.in




# శివ శంకర్ చెప్పినపుడు కాపులకు బీసీ రిజర్వేషన్లు అంటేనే వెటకారాలాడారు

## ఇపుడు అవే రిజర్వేషన్లకోసం కోస్తా కాపులు ఉద్యమాలు చేస్తున్నారు

బీసీలకు రిజర్వేషన్లు ఉండాలని మొదట్నుంచీ వాదిస్తోన్న వ్యక్తి శివశంకర్ . తాను బీసీ కులాల జాబితాను రూపొందిస్తున్నప్పుడు ఆంధ్ర ప్రాంతంలోని కాపులను కూడా బీసీ జాబితాలో చేర్చడానికి అవసరమైన సమాచారం ఇవ్వాల్సిందిగా శివశంకర్ అడిగారు. అయితే కోస్తా లోని కొందరు కాపు నేతలు కాపులకు బీసీ రిజర్వేషన్లేంటి? అని చాలా చికాగ్గా చూశారు. అదే సమయంలో ఉత్తరాంధ్రలోని తూర్పు కాపులను బీసీ జాబితాలో చేర్చాలంటూ శ్రీకాకుళానికి చెందిన కాపు నేత కోరడమే కాకుండ అందుకు అవసరమైన పూర్తి చరిత్రను సమాచారాన్ని అందించారు.

S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది







దాంతో తూర్పు కాపులకు రిజర్వేషన్లు అందుతున్నాయి. కోస్తా కాపులు మాత్రం రిజర్వేషన్ల ఫలాలు అందుకోలేకపోయారు. దీనిపై శివశంకర్ చాలా ఆవేదన చెందారు. కొద్ది మంది ధనవంతులైన కాపు నేతల అహంకారంకోసం నిరుపేదలుగా ఉన్న మెజారిటీ కాపులు రిజర్వేషన్లు పొందలేకపోయారని ఆయన అనేవారు. చిత్రం ఏంటంటే.. అప్పుడు బీసీ రిజర్వేషన్లు అడగడమేనామోషీ అన్న కోస్తా కాపులు ఇపుడు తమని బీసీ జాబితాలో చేర్చాలని ఉద్యమాలు చేస్తూనే ఉన్నారు. శివశంకర్ చెప్పినపుడే వింటే వారికి కూడా లబ్ధి చేకూరేది.





# న్యాయమూర్తి పదవిని తృణ ప్రాయంగా వదులుకున్నారు

న్యాయ మంత్రిగా న్యాయవ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెచ్చారు

న్యాయవాదిగా మంచి పేరు సంపాదించడంతో శివశంకర్ చాలా తక్కువ సమయంలోనే ఎక్కువ పాపులర్ అయ్యారు. చాలా మంది ప్రముఖులు ఆయన్ను తమ కేసులు వాదించడానికి న్యాయవాదిగా పెట్టుకున్నారు. న్యాయ శాస్త్ర కోవిదుడిగా..రాజ్యాంగ నిపుణుడిగా బహుముఖ ప్రజ్ఞాశాలిగా పేరొందిన శివశంకర్ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. అయితే న్యాయ వ్యవస్థలో బీసీలు, ఇతర బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే తాను న్యాయమూర్తిగా ఉంటే సాధ్యం కాదనుకున్నారు. న్యాయ మూర్తి పదవికి రాజీనామా చేశారు. ఆ తర్వాత ఇందిరా గాంధీ దృష్టిలో పడ్డంతో ఆయనకు కాంగ్రెస్ పార్టీ స్వాగతం పలికింది.1979 లో సికింద్రాబాద్ లోక్ సభ నియోజక వర్గం నుంచి పోటీ చేసి




విజయం సాధించారు. ఆ మరుసటి ఏడాది జరిగిన ఎన్నికల్లోనూ మరోసారి గెలిచి ఇందిరా గాంధీ కేబినెట్ లో న్యాయ శాఖమంత్రి అయ్యారు. అప్పుడే న్యాయ మూర్తుల బదలీలకు సంబంధించి ఆయన జారీ చేసిన ఒక సర్క్యులర్ న్యాయవ్యవస్థలో దుమారమే రేపింది.

Stv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

ఇది అంతర్జాతీయ స్థాయిలో ఆయన పేరు మార్మోగేలా చేసింది.1985 లో గుజరాత్ నుండి రాజ్యసభకు ఎన్నికైన శివశంకర్ 1993 వరకు కీలక పదవులు చేపట్టారు. రాజ్యసభలో హౌస్ లీడర్ గా ప్రతిపక్ష నేతగా వ్యవహరించారు. 1994 లో సిక్కిం గవర్నర్ గా 1995 లో కేరళ గవర్నర్ గా నియమితులయ్యారు. 1998 ఎన్నికల్లో తెనాలి నుంచి గెలిచి లోక్ సభలో అడుగు పెట్టారు. 2004 ఎన్నికల సమయంలో రాష్ట్రంలోని కాంగ్రెస్ నాయకత్వం టికెట్లు అమ్ముకుందని ఆరోపిస్తూ కాంగ్రెస్ కు గుడ్ బై చెప్పారు. ఆ తర్వాత సినీ నటుడు చిరంజీవి ప్రజారాజ్యం .ఆర్టీ పెట్టాలనుకున్నప్పుడు శివశంకర్ నుంచి సలహాలు సూచనలు స్వీకరించారు. 2017 లో 87 ఏళ్ల వయసులో అస్వస్థతకు గురై తుదిశ్వాస విడిచారు. భౌతికంగా ఆయన మన మధ్య లేకపోయినా ప్రతీ బీసీ గుండెల్లో ఆయన చిరస్థాయిగా చిరంజీవిగా నిలిచిపోయారు.









S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది
www.Sandeshtv.in





**P.Shiv Shankar (1929–2017)** was a jurist-turned-statesman known for his integrity, austerity, and commitment to social justice. Beginning as a lawyer and later a judge of the Andhra Pradesh High Court (1974–75), he entered politics with the Indian National Congress and rose to hold some of the most sensitive portfolios: Union Minister for Law & Justice (1980–82, 1987–88), Energy & Petroleum (1982–84), External Affairs (1986), Commerce, and Human Resource Development, while also serving as Deputy Chair of the Planning Commission. He was Leader of the House and Leader of the Opposition in the Rajya Sabha. Later, he became Governor of Sikkim (1994–95) and Kerala (1995–96). Throughout, he stood for constitutional propriety, fairness, and empowering the underprivileged through reasoned, principled public service.

*Celebrating and remembering*

# SHRI P SHIV SHANKAR ON HIS 96TH BIRTH ANNIVERSARY

**10th August, 2025**
**6pm,Ravindra Bharathi**

**Chief Guest:**
**Shri Revanth Reddy garu**
Honourable Chief Minister

**Lighting the lamp:**
**Shri Bhatti Vikramarka**
Deputy Chief Minster
Minister for Finance, Planning and Energy

**Presided by:**
**Shri Ponnam Prabhaker**
Minister for Transport and Backward Classes


**Guests of Honour**
**Shri Uttam Kumar Reddy**
Minister for Irrigation, Food and Civil Supplies

**Shri Sreedhar Babu**
Minister for Information Technology, Industry and Commerce

**Shri Jupally Krishna Rao**
Minister for Prohibition, Excise, Culture and Tourism

**Shri Vakiti Srihari**
Minister for Animal Husbandry, Youth and Sports






ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది
www.Sandeshtv.in

# బీసీ రిజర్వేషన్ల న్యాయపోరాట యోధుడు శివశంకర్






మన మాట
ప్రతి పదం ప్రజల పక్షం

చరిత్ర
నిన్న జరిగింది నేటి 'చరిత్ర' - నేడు జరిగేది రేపటి 'చరిత్ర'

S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది





అనిల్ కుమార్ కుంట....

సందేశ్ మీడియా...

93933 44405